రూ.100 కోట్లతో నగర సుందరీకరణ పనులు

- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సుకు పగడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల సదస్సును విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ మల్లికార్జున స్పష్టం చేశారు. రు.100 కోట్లతో పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదా నంలో చేస్తున్న ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఐఎస్ సదస్సుకు 26 దేశాల చెందిన 30 ఉన్నత పరిశ్రమల నుండి 8 వేల నుండి 9 వేల వరకు డెలిగేట్స్ హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. సదస్సు నిర్వహించడానికి 5 హాల్స్ ఏర్పాటు చేశామన్నారు. మెయిన్ హాలు, రెక్టిఫికేషన్ హాలు, రిజిస్ట్రేషన్ హాలు, సీఎంకు ప్రత్యేకంగా ఒక హాల్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. 1వ తేదీ సాయంత్రానికే ఏర్పాట్లు పూర్తి చేసి, రెండో తేదీన విద్యుత్ శాఖ ,రహదారులు భవనాలు, అగ్నిమాపక శాఖ అనుమతులతో డ్రైరన్ నిర్వహిస్తామని చెప్పారు. డెలిగేట్స్ కోసం 400 కార్లు, 500 రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. విశాఖపట్నం విశిష్టత, గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా బ్రోచర్లు ముద్రించామని, పర్యాటక ప్రాంతాల్లో గైడ్స్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎ.యు. ప్రాంగణంలో మూడు హెలిప్యాడ్స్ ఏర్పాటు చేయడమైనదని, సదస్సుకు వచ్చే వారికి విమానాశ్రయంలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపి శ్రీకాంత్, జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎయిర్ పోర్టు నుంచి ట్రయల్ రన్ నిర్వహించారు.

వైకాపా చట్టవ్యతిరేక పాలనకు న్యాయవాదులే బుద్ధి చెప్పాలి

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని గెలిపించండి

విశాలాంధ్ర - అనకాపల్లి : రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న చట్టవ్యతిరేక పాలనకు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాలనీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. వైకాపా ప్రభుత్వంలో న్యాయ వ్యవస్థపైనే దాడులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. న్యాయ వాదులే న్యాయ రక్షకులుగా ఉన్నారని అన్నారు. బుధవారం పట్టణంలోనీ స్థానిక కోర్టు కాంప్లెక్స్ లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోభాగంగా అనకాపల్లి బార్ అసోసియేషన్ హల్ లో న్యాయవాదులతో జరిగిన ఎన్నికల ప్రచార నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి దా వేపాడ చిరంజీవి రావు మాస్టారు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు.విధాన సభకు ఉన్నత విద్యావంతులను పంపితెనే సమస్యల కు పరిస్కరాం దొరుకుతుందని అన్నారు.ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు కారణమైన

వైకాపా నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని కోరారు.ఈ సంధర్భంగా అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.రాజశేఖర్ ని, సెక్రెటరీ ఎస్. దివాకర్ కీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదం శెట్టి నీలబాబు, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాధ్, తలారి లక్ష్మీ ప్రసాద్, ఎస్ఎఫ్ఐసత్యనారాయణ, చదరం కాశి మాస్టారు, ఆళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, జి.వామనమూర్తి

విశాలాంధ్ర - విశాఖ : గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను పేదలకు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం అడ్డుకొని తాము పేదలందరికీ సొంత ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు దాటినా నేటికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోవడం విచారకరమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి.వామనుమూర్తి విమర్శించారు. విశాఖ జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన జగనన్న ఇంటి లబ్ధి దారులందరికీ ఇళ్లు వెంటనే ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ఇసుకతోట జంక్షన్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో పేదలకు ఇళ్లు కేటాయిస్తూ, వాటికి నేడు 35 వేల రూపాయలు లబ్ధిదారులు చెల్లించాలని వార్డు సచివాలయం వాలంటీర్లు లబ్ధిదారులను వేధించడం తగదన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, లబ్ధి దారులందరికీ ఇల్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మార్చి 2న విజయవాడలో సిపిఐ నిర్వహించే ధర్నాలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు రావి కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు గద్దం రాము, మరడ రమణ ఎం.గోవింద్, నాగరాజు, కే.శంకర్రావు, ఇ.శ్రీను అసిరినాయుడు, సూరిబాబు, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92వ వార్డు పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ను గెలిపించ మని జోరుగా బెహరా భాస్కరరావు ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా 92వ వార్డు రైతు బజార్ ప్రాంగణంలో వార్డు ఆఫీసు దగ్గర పారిశుద్ధ్య కార్మికులకు జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఎస్ రమణ, ఎంఎస్ఎఫ్ అధికారి లాజర్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ గ్లౌజులు, పనిముట్లను జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరి కార్మికులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, 92 వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, 91వ అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, బురెడ్డి గోపి, కంపర సత్తిబాబు, సానిటరీ ఇన్స్పెక్టర్లుగోపి, సన్యాసిరావు, సచివాలయం కార్యదర్శులు మణికుమార్, శ్రీనివాసరావు శివ గణేష్, చైతన్య కుమారి ఔట్సోర్సింగ్ సూపర్వైజర్స్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

నేటి నుండి సీతారామ స్వామివారి వార్షిక కళ్యాణ ఉత్సవాలు

విశాలాంధ్ర - సింహాచలం : సింహగిరిపై గంగధార వద్ద నున్న సీతారామ స్వామివారి దేవాలయంలో వార్షిక కళ్యాణ ఉత్సవాలు నాటినుండి ఈనెల 8వ తేదివరకు జరుగ నున్నట్లు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం, అనుబంధ దేవాలయ మని ఈ ఓ త్రినాధ రావు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లుఈ ఈ శ్రీనివాసరాజు తెలిపారు.

గ్యాస్ ధరల పెంపు అన్యాయం

సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచడం అన్యాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో మరోసారి వంటగ్యాస్ ధరలను పెంచి వినియోగదారులపై మరోసారి ఆర్థికభారం మోపడం సమంజసం కాదని విమర్శించారు. ప్రజలు నిత్యం వాడే వంట గ్యాస్ సిలిండర్పై రూ.50 వరకు పెంచారని, అదే వాణిజ్య సిలిండర్ ధర రూ.350.50 పెంచారని, ఈ పెంపు భారం కూడా పరోక్షంగా ప్రజలపైనే పడుతుందన్నారు. నిన్నటిదాకా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,105 ఉండగా తాజా పెంపుతో రూ.1,155 అయ్యిందన్నారు. వాణిజ్య సిలిండర్ ధర రూ.2119.50కు ఎగబాకిందని, పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యావసర సరకుల ధరలు, ట్రూ అప్ పేరుతో విద్యుత్తు ఛార్జీలు పెంపుతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అల్లాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా పెరిగిన ధరలతో మరింత భారం పడనుందని ఆవేదన వ్యక్తం చేసారు. నరేంద్ర మోడీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన నాటికి వంట గ్యాస్ రూ. 465 ఉండేదని, ఇప్పుడు రూ.1200 కు చేరిందని పేర్కొన్నారు. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ శాసనసభ ఎన్నికలు ముగిసిన వెంటనే వంట గ్యాస్ ధరలు పెంచడం సామాన్యులను దగా చేయడమేనని అన్నారు.

ప్రతి ఓటరును కలుస్తూ .... వైసీపీకి మద్దతు కోరుతూ

విశాలాంధ్ర - పాడేరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుతూ... పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ ఇ.కొత్తూరు, రాయగెడ్డ, గొండెలి పంచాయతీ, లింగాపుట్టు గ్రామ సచివాలయంలో ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్నూ కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఎమ్మెల్సీ ఎన్నికల పాడేరు మండల బాధ్యులు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు ఇతర వైఎస్ఆర్సిపి నేతలు కలిసి బుధవారం పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మేలుని వివరిస్తూ భవిష్యత్తులో వైయస్సార్సీపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే జరగబోయే లబ్ధిని వారికీ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో తమ ప్రభుత్వం హయాంలో ప్రతి గడపలోనూ ఎంతెంత మేలు జరిగిందన్న విషయాన్ని ఓటర్లకు వివరించే ప్రయత్నం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం కలిసిన ప్రతి ఓటరు చాలా సానుకూలంగా స్పందించడం ఆనందదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరడాపల్లి సర్పంచ్ గల్లేలి లింగమూర్తి, ఎంపిటిసి సత్యనారాయణ, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, పిఎస్సిఎస్ చైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమర్భ బాబుల్ నాయుడు, పాలసీ రాంబాబు, మండల కన్వీనర్ పాలసీ కొట్టుబాబు తదితరులు పాల్గొన్నారు.

రమాప్రభను గెలిపించాలని ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గిరిజన సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అరకు పంచాయతీ సచివాలయంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. సిఐటీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ బి.పోతురాజు, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.సూర్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై శాసనమండలిలో గుంతెత్తే ప్రశ్నించే టీడీపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పి.సురేష్ కుమార్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 63వ వార్డు కాకరలోవ గ్రామంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. బుధవారం సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్య ఆంజనేయ పాల్గొని మాట్లాడినారు. పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలను ఆకాశాన్ని అంటుతున్నాయి అని పేద మధ్య తరగతి కుటుంబానికి చెందిన పేద ప్రజలు ఇటు తినటానికి తిండి లేక ఉండటానికి ఇల్లు లేక కట్టుకోవడానికి బట్టలేక ఇబ్బందులు పడుతూ బ్రతుకుతున్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కానీ కేంద్ర ప్రభుత్వానికి కానీ కళ్ళు ఉండి చూడలేనట్టు ప్రభుత్వాలను నడుపుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసేందుకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గుదాల రాంబాబు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా సీతంరాజును గెలిపించుకుందాం : ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైసీపీ బలపర్చిన సీతంరాజు సుధాకర్ను గెలిపించుకుందామని జీవీఎంసీ 95 వార్డు కార్పోరేటర్ ముమ్మన దేముడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రసారంలో భాగంగా బుధవారం పాపయ్యరాజు పాలెం, బీసీ కోలనీ,ఆర్.టి.సి. కోలని, శివ గాయత్రి నగర్, ప్రాంతాలలో పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రత్యేకమైన అభిమానంతో సీతం రాజును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని, అయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలి పించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరూరి చినబాబు, రోమాల నూకరాజు,కె.వి.ఆర్.లక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్,భవాని, నీలిమ, వరూధిని, సూర్య కుమారి, సుంకర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - కె.కోటపాడు : మండల కేంద్రంలో శివాలయం వద్ద బుధవారం వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శంకర్ ఫౌండేషన్. కంటి ఆసుపత్రి,, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ శిబిరంలో 90 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా ఇందులో 40 మంది కంటి ఆపరేషన్కు ఎంపీ క చేయడం జరిగింది అని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి సిబ్బంది వై పైడిరాజు. తెలిపారు ఈ 40 మందిని శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్ చేయించి తదుపరి పేషెంట్స్ ను వాళ్ల ఇళ్లకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేష డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగార్రాజు శంకర్ ఫౌండేషన్ క్యాంప్ మేనేజర్ కే అప్పలరాజు. క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈఓ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా ఉప విద్యాశాఖాధికారి యస్.ప్రేమ్ కుమార్ బుదవారం చోడవరంలోని పలు ప్రభుత్వ పాఠ శాలల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించారు. జెడ్పీ గర్ల్స్ హై స్కూలు లో తనిఖీలు చేపట్టారు. పాఠశాలలో అమలు జరుపు తున్న అన్ని కార్య క్రమాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, బోధనా డైరీలు, గ్రేడింగ్ రిజిస్టరు, బైజుస్ రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం రికార్డులు, లిప్ మరియు టర్ల్ రికార్డులు, మరియు అన్ని తరగతుల విద్యార్థుల జ్ఞానం, అవగాహన లను పరిశీలించారు. అనంతరం ఎం.డి.ఎం. నాణ్యతను, కంప్లైంట్ బాక్స్ లను పరిశీలించారు పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పై ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఈ.ఓ. వెంట మండల విద్యా శాఖాధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు వి.వి.శేగిరిరావు, నిష్టల శర్మ, క్రిష్ణారావులు, సిఆర్పీ కె.వి.ఎం.నాయుడు ఉన్నారు.

హుకుంపేటలో విద్యుత్కు అంతరాయం

విశాలాంధ్ర - హుకుంపేట : మండల కేంద్రమైన హుకుంపేటలో విద్యుత్ అంతరాయం బుధవారం కలిగింది. ఉదయం నుంచి సాయంత్రం 6.30 వరకు విధ్యుత్ లేక పోవ టంతో మండలంలో పలు శాఖలో ఆన్లైన్ చేయుటకు అధికారులు మారుమూల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలు కూడాను పరిష్కరం కలేదని అసంతృప్తి పడుతు తమగ్రామలకు తిరిగి వేలిపోయారు. మండలకేంద్రనికి చెందిన పలు వ్యపారులు విద్యుత్ లేక 'పోవటంతో హెూటల్లో తమ మేట్రియల్ తయరి చేయుటకు విద్యుత్ లేకు వ్యపారం సరిగా చేయలేక పోయమని అవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ముందుగా విద్యుత్ నిలిపి వేయటం జరుగుతుందని సమాచారం ఇస్తే తమ పనులు ముందుగానే తయరు చేసుకోని వ్యపారం చేయవలసి ఉంటుదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ముందుగానే సమాచారం ఇచ్చి విద్యుత్ ను ఆవలని స్థానికులు కోరారు.

హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి : డీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని పీఎల్పురం గ్రామానికి చెందిన వడ్లమూరి నాగేంద్రను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని పీఎల్పురం గ్రామానికి చెందిన మేడిశెట్టి సూర్య నారాయణ (దివాణం) వద్ద వ్యవసాయ పనులు చేస్తున్న వడ్లమూరి నాగేంద్ర హత్య కాబడిన విషయం తెలిసిందే. నాగేంద్రకు కాళ్లు, చేతులు కట్టేసి వ్యవసాయ బావిలో పడేసి హత్య చేశారు. ఈకేసులో 24గంటలు దాటినా నిందుతులను పోలీసులు పట్టుకోక పోవడంతో డీహెచ్పీఎస్తో పాటు పలు దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. పీఎల్పురం గ్రామంలో బాదిత కుటుంబ

సభ్యులను పరామర్శించి, చర్చలు జరిపిన దళిత నాయకులు గ్రామం నుండి ర్యాలీగా పాయకరావుపేట పోలీస్స్టేషన్ వరకు చేరుకున్నారు. నాగేంద్రను హత్య చేసిన వారిని అరెస్టు చేయాలని పోలీస్స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఈసందర్భంగా బాధితుల తరవున పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం జేవీ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత యువకుడు నాగేంద్రను హత్య చేసి కాళ్లు, చేతులు కట్టేసి వ్యవసాయ బావిలో పడేశారని తెలిపారు. దీనికి సంబంధించి పోలీసులు 302, 201 సెక్షన్లతో కేసు నమోదు చేశారని తెలిపారు. అయితే సెక్షన్ 120బి, 215లు కూడా ఎఫ్ఐఆర్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని, పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేసి, నిందుతులను వెంటనే అరెస్టు చేయాలని జేవీ ప్రభాకర్ డిమాండ్ చేశారు. మృతుడు తల్లి, బంధువులు కలసి హత్య చేసి వారిని అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయ వాది వడ్లమూరి కృష్ణస్వరూప్, డీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వడలి శివ ప్రకాష్, పల్లా విలియంకేరి, గుల్లా నాగ రాజు, కువల కుమార్, బోడపాటి శ్రీను, బి.రాంజి, కె.లోవరాజు పాల్గొన్నారు.

బ్రెయిన్ క్యాన్సర్ బాధితునికి అండగా 'నేను సైతం చారిటబుల్ ట్రస్ట్'

విశాలాంధ్ర - చింతపల్లి : గత కొంతకాలంగా బ్రెయిన్ క్యాన్సర్తో బాధ పడు తున్న పీ.కొండబాబు కుటుం బాన్ని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శివప్రసాద్ దంపతులు పరామర్శించారు. మండల కేంద్రంలో నివసిస్తున్న కొండబాబు గత కొన్నేళ్లగా బ్రెయిన్ క్యాన్సర్తో బాధపడుతున్నట్లు తెలుసుకున్న ఎంపీ మాధవి స్పందించారు తన భర్త నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శివప్రసాద్ ద్వారా ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు నిర్ణయించుకున్నారు. ఆరోగ్య పరంగానే గాక ఆర్థికంగానూ చితికిపోయిన ఆ కుటుంబానికి అండగా నిలవాలని బాధితునికి భరోసా కల్పించాలన్న సదుద్దేశంతో బాధితునికి అవసరమైన మందులను ఆర్థిక సహాయాన్ని అందించాలని సంకల్పించారు. ఇందులో భాగంగా ఆ బాధితునికి అవసరమైన 15 వేల రూపాయల విలువకు చేసే మందులతో పాటు 5000 రూపాయలు నగదును అందజేసి ఉదాహరణ చాటుకున్నారు. ఇదే విధంగా ప్రతినెల మందులు పంపించనున్నట్లు బాధిత కుటుంబానికి శివప్రసాద్ తెలియజేశారు. అధైర్య పడకుండా ఎటువంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్లు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్వాడి టీచర్ మృతి

విశాలాంధ్ర - రావికమతం : మండల కేంద్రంకు చెందిన అంగనవాడి టీచర్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అమరకంటి సత్యవతి అంగనవాడి కేంద్రం 4 లో గత కొన్ని ఏళ్లుగా విధులు నిర్వహిస్తుంది .అయితే ఈమె అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఈమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కుటుంబ సభ్యులు పలువురు కోరుతున్నారు.

సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం : వైసిపి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం మున్సిపాలిటీ , రూరల్ ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఈ నెల 13వ తేదీన జరుగు తున్నాయని ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓట్లు అప్లై చేసుకున్న ఓటర్లను ప్రతి వార్డు నాయకులు నేరుగా సంప్రదించి అవగాహన కల్పించాలన్నారు. ప్రాధాన్యత ఓటు తమ పార్టీ కేటాయించిన అభ్యర్థికి వేసి గెలిపించేలా అభ్యర్థించాలని కోరారు. వార్డులలో పర్య టించేటప్పుడు ఆయా వార్డుల నాయకులతో సమన్వయం చేసుకొని వెళ్లాలన్నారు. 174 ,175, 176 బూతులలో ఓట్లు ఉంటే తెలియజేయలన్నారు. సమిష్టిగా సమన్వయంతో పనిచేసి సీతంరాజు గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం నాయకుల అభి ప్రాయాలను తెలుసుకొని ఏ వార్డులో ఎప్పుడెప్పుడు పర్యటించాలనే వివరాలను తెలియజేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ సార్ల రాజేశ్వరి, మున్సిపల్ చైర్పర్సన్ ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ నరసింహమూర్తి, వట్టణ వైసిపి అధ్యక్షులు శివ, మండల పార్టీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఎఎంసి వైస్ చైర్మన్ మల్ల గణేష్ ,కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, సుబ్బలక్ష్మి, వైసిపి నాయకులు మామిడి శ్రీను, చిటికెలు కన్నబాబు, తమరాన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ నిధులతో పాఠశాల అభివృద్ధి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ఉప్పవరం గ్రామంలో ఎమ్పిటిసి నిధుల సహాయంతో పాఠశాల ఆవరణ నిర్మాణం చేస్తున్నట్లు ఎమ్పిటిసి రావి శోభన నాగలక్ష్మి తెలిపారు.బుదవారం ఎమ్పిటిసి రావి శోభన నాగలక్ష్మి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి సుభ ముహూర్తాన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్ని శ్రీనువాసరావు, మాజీ సర్పంచ్ మాజీ చిన్ని సత్యారావు, మాజీ వైస్ సర్పంచ్ అడపా మహాలక్ష్మి నాయుడు, పల్లి శ్రీను, దరియా, గంగిరెడ్డి భాస్కర్, కాయలు శ్రీను పాల్గొన్నారు.

కేంబ్రిడ్జ్ స్కూల్లో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - కశింకోట : క్రాఫ్ట్ ఎగ్జిబిషన్, ప్రబిటి షో కేంబ్రిడ్జ్ స్పేస్ స్కూల్ కశింకోట కేంబ్రిడ్జ్ స్కూల్ యాజమాన్యం ఒక వినూత్న కార్య క్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ విలాసన్ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న ప్రతిభను చాటి చెప్పడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించ మన్నారు. ప్రతిరోజు ప్రార్థన సమావేశంలో పిల్లలు తయారుచేసిన క్రాఫ్ట్ వస్తువులను జాగ్రత్త చేసి వాటితో క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించామని తెలిపారు. పనికిరాని వస్తువులతో రంగురంగుల కాగితాలతో అందమైన వస్తువులను విద్యార్థులతో తయారు చేయించామన్నారు. పిల్లల్లో దాగిన సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రతిభా వంతుల్ని చేయాలని తపనతో ఈ కార్యక్రమం ప్రారంభించ బడిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి విద్యార్థుల తల్లిదండ్రులు చుట్టుప్రక్కల వారు చూసి ఎంతో ఆనందించారు. వారి సలహాలను సూచనలను ఇచ్చారు. పిల్లల ప్రతిభకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ డైరెక్టర్ విలాసన కు ధన్యవాదాలు తెలియజేసారు.

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం అమలు ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక కిట్లను బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోసం గుడాలోని విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు జి విజయ విద్యా కానుక కిట్లను పంపిణీ చేసింది. పంపిణీ అనంతరం ఆమె మాట్లాడుతూ . పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన ఆక్టివిటీస్ పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయుడు పీతల విలియం కేరి విధి నిర్వహణ పట్ల ఆమె అభినందించారు. కోసోమ్ గుడ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాల కన్నా దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చక్కని బోధన, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో విద్యార్థుల ప్రగతి బాగుందని, ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోడం వల్ల 1వ తరగతి విద్యార్థులు కూడా చక్కగా చదువు తున్నారని ఆమె ఉపాధ్యాయుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మండల వైసిపి నాయకులు చిరంజీవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియంకేరి పాల్గున్నారు.

తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర - కోటవురట్ల : పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు అనకాపల్లి జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు ఓటర్లను కోరారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీనివాస్ రావు ఇంటివద్ద తెదేపా నాయకులు సమావేశమై ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించవలసిన విధివిధానాలపై చర్చించారు. ప్రతి ఒక్కరు తమ గ్రామంలో ఉన్న పట్టాభద్రుల ఓటర్ల వివరాలతో నేరుగా వారిని కలిసి తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసేలా కృషి చేయాలన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుచరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, యువకులు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నందున వారికి తెదేపా తరుపున భరోసా కల్పిస్తూ వారి యొక్క ఓటును తెదేపా అభ్యర్థికి వేసేలా కృషి చేయాలన్నారు. అనంతరం కోటవురట్ల ప్రధాన కేంద్రంలో పట్టా భద్రుల ఓటర్లను కలిసి తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్లకి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాలని పార్టీ క్యాడర్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వేచలపు జనార్ధన్, కోటవురట్ల ఎంపీటీసీ పీవీ సూర్యారావు, వేచలపు భాస్కరరావు, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి లింగం నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి సుంకర బాబ్జి, బోడపాలెం సత్తిబాబు, ఎండపల్లి చంటి, మండల బీసీ సెల్ అధ్యక్షులు నంబారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించాలని సీలేరు వర్తకులు ఆందోళన

విశాలాంధ్ర - సీలేరు : జికెవీధి మండలం సీలేరులో బుధవారం రెవెన్యూ సిబ్బంది స్థానిక మార్కెట్ సెంటర్‌లో గల షాపులు, లాడ్జీల వివరాల సేకరణతో స్థానిక వర్తకులు, షాపులు, లాడ్జిల యాజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. వాట్సాప్ గ్రూపుల్లో స్థానిక మార్కెట్‌లో ఉన్న షాపుల వివరాలను వర్తకులు, యాజ మానులు సచివాలయంకు వచ్చి ఆర్ఐకి తెలియజేయాలంటూ సందేశం వచ్చింది. దీంతో వర్తకుల గుండెల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే సీలేరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించేందుకు సీలేరు గ్రామం కొంత మేరకుపోతుందని, ముఖ్యంగా మార్కెట్ సెంటర్‌పోతుందని ప్రచారం జోరుగా సాగుతుంది. జికేవీధి మండలం సీలేరు ప్రాజెక్టు నిర్మాణ సమయం 1964లో ఇక్కడ వివిధ పనుల నిమిత్తం అప్పట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, తమిళనాడు ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చారు. వీరిలో కొంత మంది ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో చేరగా మరికొంత మంది వివిధ రకాల కిరాణా, హోటల్స్, కూరగాయల వంటి వ్యాపారాలు నిర్వహిస్తూ వీరంతా అప్పటి నుంచి ఇక్కడే స్థిరపడిపోయారు. వ్యాపారులపై ఆధారపడిన వారికి అప్పట్లో ఏపిఎస్ఈబి అధికార్లు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రాంతంలో కొంత స్థలాన్ని వారి వారి పేరిట ఎలాట్‌మెంట్ చేశారు. దీంతో వీరంతా ఆ ప్రాంతంలో షాపులతో పాటు నివాసాలను ఏర్పాటు చేసుకుంటూ జీవనాన్ని వెల్లబుచ్చుతున్నారు. గిరిజన, గిరిజనేతర్లు కూడా ఉన్నారు. అయితే సీలేరులో ఇటీవల ప్రతిపాదిత పంప్ స్టోరేజీ ప్రాజెక్టుకు అనుమతులు వచ్చి పనులు ప్రారంభిస్తే సీలేరు మార్కెట్ అంతా ఖాళీ చేయాల్సి ఉంటుందన్న పుకార్లు గత ఏడాదిగా సీలేరులో హల్‌చల్ చేస్తూ వస్తున్నాయి. ప్రాజెక్టు సర్వే అనంతరం సర్వే రాళ్లు కూడా మార్కెట్ ప్రాంతానికి దగ్గరలో ఉన్న 7వ క్రాస్ రోడ్డు పంచాయతీ కార్యాలయం సమీపంలో కూడా సర్వే రాళ్లు పడటంతో స్థానికుల్లో మరింతగా భయాందోళనలు నెలకొన్నాయి. తాజాగా పంప్ స్టోరేజీ ప్రాజెక్టుపై ఏప్రిల్ 1న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణకు ఖరారు కావడంతో పాటు రెవెన్యూ సిబ్బంది సీలేరులో షాపుల వివరాల సేకరణ అంశంపై పంప్ స్టోరేజీ ప్రాజెక్టు కోసమే ఈ వివరాలను సేకరిస్తున్నారంటూ స్థానికుల్లో ఆందోళన మరింత ఎక్కువైంది. వివరాలనే సేకరస్తున్న ఆర్ఐ వీఆర్వోలను స్థానికులు దేవి నిమిత్తంగా ఈ వివరాలు సేకరిస్తున్నారని వివరణ కోరిన తహశీల్దార్ వారి ఆదేశాల మేరకు వివరాలను సేకరిస్తున్నామని మాత్రమే చెబుతున్నారని స్థానికులు తెలిపారు. గతంలో గిరిజనేతర్లు లాడ్జిలు, షాపులు నిర్మించుకున్నారని ఫిర్యాదులు అందాయని ఈ మేరకు ఉన్నతాధికార్ల ఆదేశాల మేరకు సిబ్బంది వివరాలను సేకరించామని ప్రాజెక్టు కోసమని స్థానికులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహశీల్దార్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

పెంచిన ధరలకు భవన యజమానులు సహకరించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : పెంచిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు ఇచ్చి భవన యజమానులు సహ కరించాలని శ్రీసాయి శ్యామల తుని, పాయకరావుపేట తాపీ పనివారుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు కోరారు. సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా తాపీ పనివారుల కూలీ ధరలు పెంచినట్లు తెలిపారు. గతంలో మేస్త్రికి రూ.750 ఉండగా ప్రస్తుతం రూ.800కి పెంచామని తెలిపారు. మగ కూలికి రూ.600 నుండి రూ.650, ఆడ కూలికి రూ.470 నుండి రూ.500కి కూలీ రేట్లు పెంచామని తెలిపారు. పెంచిన ధరలు ఈనెల 9వ తేదీ నుండి ఏడాది పాటు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈసందర్భంగా కూలీ ధరల కరపత్రాలు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో కూంద్రపు చిన్నారావు, కూంద్రపు చంటి, వంపరబోయిన చంటి, చందా శ్రీనివాసరావు, మేకల సత్తిబాబు, రాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తనిష్క జ్యువెలరీ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం : జ్యువెలరీ షోరూంను ప్రారంభించిన భీమిలి శాసనసభ్యులు అనందపురం, మండలం పెద్దిపాలెం పారడైజ్ హెూటల్ పక్కన తనిష్క జువెలరీని శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు పాల్గొని ప్రారంభించారు పెద్దిపాలెం గ్రామానికి చెందిన కూరాకుల మురళి కుమార్‌చే ఏర్పాటుచేసిన ఈ జ్యువెలరీ లో అన్ని రకాల జ్యువలరీ వస్తువులు,వెండి వస్తువులు సరసమైన ధరలకు అందు బాటులో ఉంటాయన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి బంగారు ఆభరణాలు కొనుక్కోవలసిన అవసరం లేదని దగ్గరలో ఉన్న తనిష్క జ్యువలరీ లో అన్ని రకాల బంగారం వస్తువులు అందుబాటులో పెట్టినట్లు జూలరీ యాజమాని మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ప్రభుత్వ న్యాయ సలహాదారి మరి పిల్లి చిన్నయ పాత్రుడు, నాయకులు బావి శెట్టి రాజు, కూరాకుల వెంకటేష్, పోతిన వెంకట అప్పారావు, గుండు నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

కుంభారవి బాబుకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - అనంతగిరి : గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులు కానున్న ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవి బాబు ని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు బుధవారం శుభాభినందనలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కుంభా రవి బాబు ని ఎమ్మెల్సీగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా ముంచంగిపుట్టు మండలం వచ్చిన ఆయనను పాడేరు శాసనసభ్యులు, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు శాసనసభ్యులు శ్రీ చెట్టి పాల్గుణ జీసిసి చైర్ పర్సన్ శ్రీమతి శోభా స్వాతిరాణి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగరావు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి పాల్గొన్నారు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారికి గిరిజనులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

మైక్ టైసన్ బాక్సింగ్ క్లబ్ ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం : మైక్ టైసన్ బాక్సింగ్ క్లబ్ నూతనంగా శ్రీహరిపురం యమ్.ఐ. జి కాలనిలో క్రీడా మైదానంలో బుధవారం సంస్థ సభ్యుల ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 60 వ వార్డ్ డైనమిక్ కార్పొరేటర్ పి.వి.సురేష్, మరియు కాలని అధ్యక్షులు మాత వెంకట రమణ, పాల్గొని చిన్నారులతో సో ఫైట్ ఏర్పాటు ప్రారంభించి. మాట్లాడుతూ జాతియ్య స్థాయిలో చిన్నారులకు శిక్షణ ఇచ్చి క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కోరారు. నేషనల్ క్రీడా కారుడు రైల్వే ఉద్యోగి షేక్ ఆలీ శిక్షణలో ఆర్మీ ఉద్యోగి ప్రసాద్ పాత్రుడు, వీరు ఇరువురు ఎటువంటి లాభ పేక్ష లేకుండా ఉచితంగా బాక్సింగ్ నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో పిల్లా వెంకటి, లక్ష్మీపతి, బిల్డర్ సంతోష్, భోగవిల్లి ఆనంద్, గణేష్, పోతిన హరి పాత్రుడు, పిల్ల సాయి, నవీన్ పాల్గొన్నారు.

సీలేరులో డెంగ్యూ పట్ల అప్రమత్తం

విశాలాంధ్ర - సీలేరు : సీలేరులో డెంగ్యూ కేసు నమోదు కావడంతో అధికారులు అప్రమత్త మయ్యారు. బుధవారం గ్రామంలో పిహెచ్‌సి సబ్ యూనిట్ సిబ్బంది గ్రామంలో ఫీవర్ స్క్రీనింగ్ నిర్వహించారు. అలాగే యాంటీ లార్వా ఆపరేషన్, స్ప్రేయింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కె.ఖర్‌మస్తాన్‌వల్లి, డాక్టర్ కె.సౌమ్య, హెల్త్ సూపర్‌వైజర్ ఎన్.త్రినాథ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్.కన్నబాబు, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ ఎం.శ్రావణి, ఏఎన్ఎం బి.దేవి, బి.జీవన్‌కుమార్, ఆశ కార్యకర్తలు సంగీత, కరుణ మణి, దోయిమతి పాల్గొన్నారు.

మాచ్ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో పునరుత్పాదన

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ఖండ్ జలవిద్యుత్ కేంద్రం లో గత నాలుగు రోజులుగా నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి బుధవారం ప్రాజెక్ట్ ఉద్యో గులు, కార్మికులు శ్రమించి ఎట్టాకెలకు బుధవారం విద్యుత్ ఉత్పత్తిని పునారుదించారు, టిఫి డ్యామ్ వద్ద సొరంగ మార్గం వద్ద తుప్పలు చెట్లు చేరిపోవడం వలన జాలి గేట్ పడిపోవడంతో గత నాలుగు రోజులుగా విద్యుత్ ఉత్పత్తులకు తీవ్ర ఆటంకం ఏర్పడిన విషయం విధితమే, దీంతో ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రాజెక్ట్, కార్మికులతో రాత్రనకా పగలనకా అష్ట కష్టాలు పడి మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఉత్పాదనకు ఎటువంటి ఆటంకం లేకుండా బుధవారం విద్యుత్ ఉత్పాదన ఉద్ధరణ చేశారు టిఫి డ్యామ్ సొరంగ మార్గం మరమ్మత్తులు గురవడంతో మచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్ర ఉద్యోగులు నిలిపివేశారు. ప్రాజెక్ట్ అధికారులు రాత్రి పగళ్ళు శ్రమించి నాలుగు రోజులు తరువాత విద్యుత్ ఉత్పాందన వినియోగంలోకి తీసుకు వచ్చామని ప్రాజెక్ట్ ఎస్ ఈ కె.వి నాగేశ్వరరావు తెలిపారు.

3న కాఫీ బహిరంగ వేలం : కలెక్టర్ సుమిత్‌కుమార్

విశాలాంధ్ర - పాడేరు : ది విశాఖ చింతపల్లి ట్రైబల్ కాఫీ ప్రొడ్యూసర్స్ మాక్స్ ఆద్వర్యంలో మార్చ్ 03వ తేదీన మధ్యాహ్నం 03.00 గంటలకు కాఫీ బహిరంగ వేలం వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు కలక్టరేట్ ఆవరణలో జరుగు ఈ వేలంలో ఆసక్తిదారులు పాల్గొని కాఫీని కొనుగోలు చేయవచ్చని కలక్టర్ తెలిపారు. మాక్స్ అధీనంలో 135.25 మెట్రిక్ టన్నుల కాఫీ పార్చ్మెంట్, 17.60 మెట్రిక్ టన్నుల కాఫీ ఫ్లోట్ చెర్రీ స్టాక్ ఉన్నందున వాటిని కొనుగోలు చేయు ఆసక్తి కల వర్తకులు తిరిగ వాపసు చేయబడని ఎంట్రెన్స్ ఫీజు క్రింద ఐదు వేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని, వేలంలో పాల్గొనదలచినవారు చింతపల్లి పల్పింగ్ యూనిట్ వద్ద ఉన్న స్టాకును పరిశీలించుకోవచ్చన్నారు. అదేవిధంగా నియమ నిబంధనలు, సెక్యూరిటి డిపాజిట్ మొదలగు ఇతర వివరాలకు 7569118491, 9440803572 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. వేలంలో పాల్గొనదలచిన కాఫీ కొనుగులుదారులు వేలం స్థలం, తేదీ, సమయం గుర్తించి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

జనసైనికుల కుటుంబాలను పరామర్శించిన పరుచూరి భాస్కర్ రావు

విశాలాంధ్ర - అనకాపల్లి : ఇటీవల మృతి చెందిన జనసైనికుల కుటుంబాలను జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు బుధవారం పరామర్శించారు. మండలంలో దిబ్బపాలెం గ్రామంలో ఇటీవల ప్రమాదవ సాత్తు మరణించిన క్రియాశీలక జనసైనికుడు నందారపు రమణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాటూరు గ్రామంలో కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన కరణం సాయి కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కశింకోట మండలంలో విలేకరి వెంకట అప్పారావు తల్లి స్వర్గస్తులైన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరమర్శించారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

చైతన్యలో జాతీయ సైన్స్ వారోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : జాతీయ సైన్స్ వారోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ చైతన్య పాతశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసి 5వ జోన్ కమిషనర్ ఆర్ జివి.కృష్ణ విచ్చేసి, విద్యార్థులు తయారుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు తిలగించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.తారకేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన నమూనాలు భవిష్యత్తు భవితకు మార్గదర్శకం కావాలన్నారు. ఇలాంటి ఆవిష్కరణలు మరెన్నో చేయాలని అబినందనలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర జిల్లా పాఠశాలల విభాగం ఏజీఎం ఎం.వి సురేష్, రీజినల్ ఇంచార్జ్ వై.ఆశి బాబు, వైజాగ్ జోన్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఎల్. రాజేష్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ పి.రవికుమార్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం.అర్.వి శేషగిరి, అసిస్టెంట్ డీన్ ఎస్ వి గోవిందరావు, ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ఎస్. రాజ్యలక్ష్మి మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గాలికుంటు వ్యాధికి వ్యాక్సిన్ సిద్ధం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజ వొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో బుధవారం వేటర్నరి డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో పశువులకు వ్యాక్సినేషన్ కార్య క్రమాన్ని ప్రారంభించారు, మండలంలో 16 సచివాలయాల పరిధిలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్లు సిద్ధం చేసామని, 11000 వ్యాక్సిన్ డోసులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు, రైతులు తమ పశువులను అందుబాటులో ఉంచి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

రూ.5000 ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని దండిసురవరం గ్రామనికి చెందిన ఇటీవల ప్రమాదంలో గాయపడిన వేపాడ శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు పారామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారపు పెద్దినాయుడు బొబ్బది తాతారావు వేపాడ నాగేశ్వరరావు వేపాడు భూలోక గండి సత్యారావు వేపాడ వరహాలనాయుడు సయ్యపురెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు .

ఉచిత బియ్యం సరఫరాలో డబ్బులు వసూలు చేస్తే చర్యలు

విశాలాంధ్ర - పాడేరు : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులకు ఉచితంగా సరఫరా చేస్తున్న బియ్యానికి కొన్ని ప్రాంతాల్లో ఒక రూపాయి వసూలు చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు ఫిర్యాదులు అందుతున్నాయని సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని తహశీల్దార్లు, ఎఎస్ఓలు, సిఎస్ డిటిలు అప్రమత్తంగా ఉండి అటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని జెసి హెచ్చరించారు. ప్రభుత్వం ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహిస్తోందని, సర్వేలో డబ్బులు వసూలు చేసినట్లు ప్రజలు ఆరోపిస్తే తీవ్రంగా పరిగణించటంతో పాటు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ఉచితంగానే బియ్యం సరఫరా చేస్తున్నందున ఒక రూపాయి వసూలు చేయరాదని, లబ్ధిదారులు ఈ విషయం గమనించి డబ్బులు ఇవ్వరాదని జెసి సూచించారు.

అనందపురంలో జోరుగా వైసీపీ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం వలు పంచాయతీలలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు ఆనందపురం వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు ఆనందపురం, బోని, ఎల్వి పాలెం, పాలవలస, గోట్టుపల్లి, బోయపాలెం, చందక, కుసులవాడ, పంచా యతీలో పట్టబద్రుల ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పర్యటించారు పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా విద్యావంతులకు, టీచర్స్‌కూ జననేత జగనన్న మూడున్నర సంవత్సరకాలంగా చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం వివరించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.యస్.అర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సౌమ్యులు, విద్యావంతులైన సీతంరాజు సుధాకర్ గారిని మొదటి ప్రాధాన్యత ఓటి వేసి అత్యంత మెజారిటీ తో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను, బోట్ట రామకృష్ణ, కోరాడ ముసలి నాయుడు, బంటుపల్లి. మణి శంకర్ నాయుడు, ఇల్లాపు జగన్, లెంక రాంబాబు, పాండ్రంకి అప్పారావు, మహంతి శివాజీ, షినగం దామోదర్ రావు, చందక.లక్ష్మి, షినగం పెద్ద రామారావు, చిన్న రామారావు, అప్పలస్వామి, లోడగల రమణ, రౌతు వెంకట్రావు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజును గెలిపించుకుందాం

అరకు ఎంపీ మాధవి

విశాలాంధ్ర - కొయ్యూరు : వైయస్సార్సీపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి కోరారు. మండలంలోని శరభన్నపాలెం సచివాలయ పరిధిలో త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎంపీ మాధవి ప్రచారాన్ని చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. శరవన్నపాలెం సర్పంచ్ సత్యనారాయణ అల్లూరి జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ తదితరులతో ఎంపీ మాధవి సచివాలయ సిబ్బంది పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఓటును అభ్యర్థించారు.

గిరిజన మహిళ అదృశ్యం

విశాలాంధ్ర - సీలేరు : జికేవీధి మండలం సీలేరు పోలీస్‌స్టేషన్ పరిధి లోని దారకొండ వం చాయతీ పరిధిలోగల పేట్రా యి గ్రామానికి చెందిన మరిగల శ్రావణి ఆచూసి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని సీలేరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22న గ్రామం నుంచి అదృశ్యమైందన్నారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులు గాలించినా ఆచూకి లభ్యం కాలేదన్నారు. కావున శ్రావణి ఆచూకి తెలిసినట్లు అయితే పోలీస్‌స్టేషన్‌కు గానీ 9440904234, 9440904236కు సంప్రదించాలని సూచించారు.

పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో పశువులకు రాయితీపై పశు దాణాను ప్రభుత్వం అందిస్తుందని పశు వైద్యాధికారి రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 టన్నులు పశుదాణా మండల కేంద్రానికి వచ్చిందన్నారు. ప్రభుత్వం రైతుకు కేజీ ఆరున్నర రూపాయలకే అందిస్తుందన్నారు. ఈ దాణా వల్ల పాల దిగుబడి పెరుగుతుందన్నారు. అనంతరం రైతులకు పశుదాణాను పంపిణీ చేశారు.

ప్లాంట్ నష్టాలపై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రకటనను ఖండించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో 748వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా ఈ. ఆర్. ఎస్, ,ఈ. అండ్ ఎస్ఎఫ్, ఎస్.ఎస్.డి సేఫ్టీ, విభాగల కార్మికులు పాల్గొన్నారు, పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, వీళ్ళ రామ్మోహన్ కుమార్, నాగిరెడ్డి. రామారావు, జె రామకృష్ణ, డి శ్రీనివాస్, పాల్గొని మాట్లాడారు.విశాఖ ఉక్కును ఉద్దేశపూర్వకంగా నష్టాలు బారిన నెట్టి సిక్ ఇండస్ట్రీగా ప్రకటించాలని కేంద్రం కుట్ర పనిందని దీనిలో భాగంగానే అనేక విభాగాలు మూసివేసి, ఉత్పత్తి నిలిపివేసి, అనేక అవాంతరాలు సృష్టిస్తూ నష్టాలు తీసుక నేట్టిందన్నారు. కరోనా సమయంలో కూడా 28 వేల కోట్ల రూపాయలు టర్నోవర్ చేసి ప్రతినెల 500 కోట్లు నికర లాభాలు అర్జించిన కంపెనీని ప్రైవేట్ కర్ణ కుట్రలో భాగంగా ప్రతినెల వందల కోట్లు నష్టాలు తీసుక మెట్టిన వైనాన్ని దేశప్రజానీకం గమనిస్తున్నారు అన్నారు. సలాది మందికి అన్నం పెట్టే పరిశ్రమలను నిర్వీర్యం చేయడం దుర్మార్గాలకు పరాకాష్టన్నారు. దేశ ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కరోనా వైరస్ కంటే ప్రమాదకరమైన ఆదానీ ఆర్థిక సంక్షేమం అని ఈ సంక్షోభంలో దేశంలో ఉన్న అన్ని వర్గాలు అన్ని రంగాలు అథోగతి పాలు అవ్వక తప్పదని గుర్తిస్తున్నారు అన్నారు. బిజెపికి చివరి ఎన్నికలు కాగలరని ఈ సందర్భంగా హెచ్చరించారు. కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నష్టాలకు వక్ర భాష్యం చెబుతూ ఇప్పుడు ప్రకటనలు చేయడం దుర్మార్గం అన్నారు. నష్టాలకు కారణమైన వారే తప్పుడు ప్రకటనలు చేయడం తగదన్నారు. ఈ దీక్ష సుగుణంలో అనేకమంది కార్మికుల పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించి కష్టాలు కొని తెచ్చుకోవద్దు

గిరిజనులకు ఎస్ఐ లోకేష్ కుమార్ హితవు

విశాలాంధ్ర - కొయ్యూరు : మావోయిస్టులకు సహకరించి జీవితాలను నాశనం చేసుకోవద్దని మంప ఎస్సై లోకేష్ కుమార్ గిరి యువతకు హితబోధ చేశారు. మండ లంలోని అత్యంత మారుమూల మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలైన యు చీడిపాలెం బూదరాళ్ల పంచాయతీల పరిధి వలు మారుమూల గ్రామాలను ఎస్సై లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు సందర్శించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గిరి గ్రామాలను సందర్శించిన పోలీసులు అక్కడి ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ కుమార్ మాట్లాడుతూ మావోయిస్టులకు సహకరించడం మావోయిస్టు కార్యకలాపాలలో పాలుపంచుకోవడం చట్టరీత్యా నేరం అన్నారు. అటువంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. అలాగే గంజాయి సాగు రవాణా క్రయవిక్రయాలు చేపట్టరాదన్నారు. దళారులు వ్యాపారస్తులు మధ్యవర్తుల మాటలు నమ్మి గంజాయి సాగు రవాణా తో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి నాటుసారా వంటి వాటితో పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలలోని గిరి యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు నిర్వహించడం, గిరి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చెడు అలవాట్లు చెడు వ్యసనాలకు బానిస కావద్దని హితబోధ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలకు మందులు యువతకు వాలీబాల్ కిట్లు చిన్నారులకు చాక్లెట్లు స్వీట్లు పంచి గిరిజనులతో పోలీసులు మమేకమయ్యారు.

తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యూరు : వైయస్సార్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలను సద్వినియోగం చేసు కోవాలని ఎస్టీ కమిషన్ మెంబర్ మత్సరాస విశ్వేశ్వర రాజు కోరారు. మండలంలోని రాజేంద్ర పాలెం పీహెచ్సీ గర్భిణీ స్త్రీల సంరక్షణ కేంద్రానికి మంజూరు చేసిన నూతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాన్ని ఎంపీపీ బదుగు రమేష్ చింతపల్లి ఏఎంసీ చైర్పర్సన్ రాజులమ్మ స్థానిక నేతలతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆసుపత్రిలో ప్రసవానంతరం తల్లి బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ను అందుబాటులోకి తేవటం అభినందనీయమన్నారు. మారుమూల ప్రాంతాల ఆదివాసీలకు సైతం తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు అందుబాటులోకి రావడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ వాహన సేవలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీడిపాలెం పంచాయతీ సర్పంచ్ సోమన్న దొర, ఏఎంసి డైరెక్టర్ అచ్యుత్రామ్ పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేస్తేనే ఆందోళన విరమణ

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : హత్య చేసిన వారిని అరెస్టు చేస్తే తప్ప తాము ఆందోళన విరమించేది లేదని మండలంలోని పీఎల్‌పురం గ్రామానికి చెందిన హత్య కాబడిన వడ్లమూరి నాగేంద్ర కుటుంబ సభ్యులు, దళిత నాయకులు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పేరు ప్రస్తావిస్తూ అతనే నాగేంద్రను హత్య చేశాడని, అతడ్ని వెంటనే అరెస్టు చేయమని గ్రామం నుండి ర్యాలీగా తరలివచ్చి పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. పెద్ద ఎత్తున కేకలు, నినాదాలు చేశారు. సీఐలు వి.అప్పలరాజు, నారాయణరావు ఎంత చెప్పినా ఆందోళన విరమించలేదు. హత్య చేసిన వారిని అరెస్టు చేసిన తర్వాతనే ఆందోళన విరమిస్తామని, పోస్టు మార్టం చేసేందుకు సహకరిస్తామని తేల్చి చెప్పారు. పోలీసులు చేసేదేమి లేక ఫిర్యాదులో పేర్కొన్న 5గురిలో 4గురిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేపట్టడంతో ఆందోళన విరమించారు. ఒకానొక దశలో పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఈసందర్భంగా దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. దళితులపై అగ్రవర్ణాల ఆదిపత్యం పెరిగిపోయి దాడులు, హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీగా టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలి

విశాలాంధ్ర - జికేవీధి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కోరారు. జికేవీధి మండలం పెదవలస ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలతో బుద్ధి రావాలన్నారు. మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిరంజీవిరావును గెలపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గ కార్యనిర్వహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, జికేవీధి క్లస్టర్ ఇన్‌చార్జ్ పాండురాజు, సీనియర్ నాయకులు వేమన శ్రీను, కొరుప్రోలు మహేష్, పంద్రా నూకరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలం చమ్మచింత ఎంపీపీ పాఠశాలలో మొక్కలను సంరక్షించిన పిల్లలకు సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలోని ప్రధానోపాధ్యాయులు కాశపు సత్యనారాయణమాస్టారు, ఉపాధ్యాయ బృందంతో పాటు పూర్వ విద్యార్థి నానాజీ పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ వాహనాన్ని తగలబెట్టిన మావోయిస్టులు

విశాలాంధ్ర - చింతూరు: ఆంధ్ర సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్గడ్ లోని సుకుమా జిల్లా కుంట బ్లాక్ పరిధిలో బండ మురళి గూడెం గ్రామాల మధ్య బిఎస్ఎన్ఎల్ నిర్వహిస్తున్న టవర్ లైన్ నిర్మాణం కోసం సిబ్బందితో వచ్చిన బొలెరో వాహనాన్ని బుధవారం మావోయిస్టులు అడ్డుకొని అందులో ఉన్న ముగ్గురు సిబ్బందిని కిందకి దింపి బొలెరో వాహనాన్ని దగ్ధం చేశారు. అనంతరం కిందకు దింపిన కూలీలను మీరు పోలీసులకు సహకరిస్తున్నారని చెబుతూ గతంలో హెచ్చరికలు చేసిన బేఖాతరు చేశారని ఆరోపిస్తూ విచక్షణారహితంగా చితక బాదారు. చేతిలో గాయాలైన ముగ్గురు సిబ్బంది చికిస్స కొరకు దేవాంగన్, బాక్సి పటాన్, సంజయ్ కుమార్‌లను సుకుమా జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించినారు. గతంలో అనేకసార్లు బిఎస్ఎన్ఎల్ సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయవద్దని మావోయిస్టులో హెచ్చరించడం జరిగింది. భారత కమ్యూనిస్ట్ మావోయిస్ట్ పార్టీ పేరిట ఓ లేఖను సంఘటనా స్థలంలో పెట్టారు. విషయం తెలుసుకున్న కుంట పోలీస్ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పర్యవేక్షిస్తున్నారు. అనంతరం అంతపురం అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు. విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

ఈవీ స్టార్ట్అప్ రివర్ స్కూటర్లలో ఎస్‌యువీ "ఇండీ" విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: బెంగళూరుకి చెందిన 'రివర్' అనే ఎలక్ట్రిక్ వెహికల్ (ఈ వీ) స్టార్ట్అప్ 'ఇండీ' అనే స్కూటర్లలో ఎస్ యూవీ వంటి స్కూటర్‌ని ప్రవేశ పెట్టింది. ఈ స్కూటర్ విప్లవాత్మకమైన డిజైన్ మరియు మునుపెన్నడూ చూడని లక్షణాల తో స్కూటర్ యొక్క వినియోగాన్ని పెంపొందించేలా తయారుచెయ్యబడింది. 'ఇండీ' 'రివర్' ఆర్ డి పరిశోధన సౌకర్యంతో బెంగళూరులో రూపొందించబడింది. నగర పరిసరాల్లో ఉన్న 'రివర్' ఫ్యాక్టరీలో తయారుచెయ్యబడుతుంది. "డిజైన్-ఫస్ట్ ప్రక్రియ ద్వారా ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరచడమే 'రివర్' యొక్క ముఖ్య ఉద్దేశం. మా మొదటి ఉత్పత్తి ఐన 'ఇండీ' ఒక బోల్డ్ స్టేట్మెంట్. ఇది వాడుక మరియు జీవనశైలి వంటి రెండు విభిన్నమైన విధానాలని కలుపుతుంది. ఇది ప్రాక్టీకాలిటీ, సామర్థ్యం మరియు స్టైల్ ల సరైన కలయికతో అత్యంత తెలివైన స్కూటర్" అని 'రివర్' సహ వ్యవసాపకుడు ముఖ్యకార్యనిర్వహణాధికారి అరవింద్ మణి తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభను గెలిపిద్దాం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గిరిజన సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అరకు పంచా యతీ సచివాలయంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహిం చారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎస్ బి పోతురాజు, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై శాసన మండలిలో గుంతెత్తే ప్రశ్నించే పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పి సురేష్ కుమార్, పి సత్యనారాయణ పాల్గొన్నారు.

అనంతగిరి: డాక్టర్ కోరేడ్ల రమప్రభను గెలిపించు కుందామని మండలంలో విస్తృత ప్రచారం చేశారు. అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు బృందం ఆద్వర్యంలో ప్రచారం చేపట్టారు. శివలింగపురం, కొత్తురు, చిలకలగెడ్డ పరిసర ప్రాంతాల్లో పల్లు పాఠశాలల్లో గ్రాడ్యుయేట్ ఉపాద్యాయులను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రాడ్యుయేట్స్ కి కలసి ఓటు వేయలని శాసన మండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగా,కార్మికుల కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తరుపున అటు ఉద్యోగుల,ఇటు ప్రజల గొంతు వినిపించే ఎమ్మెల్సీగా చట్టసభల్లో ఉద్యోగుల కార్మికుల హక్కులను ప్రజల సమస్యలపై శాసన మండలీలో వాణి వినిపించే డాక్టర్ కోరేడ్ల రమప్రభ ముందుంటారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మోస్య, అనంతగిరి గిరిజన సంఘం నాయకులు సోమేల నాగులు, జన్ని సుబ్బారావు, నరాజీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధే హెరిటేజ్ డెయిరీ ధ్యేయం

విశాలాంధ్ర - అచ్యుతా పురం: పాడి రైతుల అభివృద్ధే హెరిటేజ్ డెయిరీ ధ్యేయమని జోనల్ మేనేజర్ వి.దివాకర్ అన్నారు. బుదవారం నడింపల్లి గ్రా మంలో నూతనంగా హెరిటేజ్ డెయిరీ పాల సేకరణ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ పాడి రైతులకు అండగా ఉంటుందన్నారు. పశువులకు కృత్రిమ గర్భాదారణ అందుబాటులో ఉంటూ, ఆడ పెయ్య పుట్టుటకు 500 రూపాయలకు అందుబాటులో కృత్రిమ గర్భదారణ అవుతుందన్నారు. హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడి రైతులు సహజంగా మరణిస్తే 50 వేలు, ప్రమాదపుసాత్తు మరణిస్తే 2 లక్షలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వై.పైడిరాజు, మేనేజర్ కూండ్రపు శేషు, అప్పారావు, కృష్ణ అధిక సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి డాక్టరు వేపాడ చిరంజీవిరావు విజయాన్ని కాంక్షిస్తూ మండలం చౌడువాడ, కె.కోటపాడు జడ్పీ హైస్కూళ్లు,కింతాడ శివారు గొల్లలపాలెం కేజీబీ విద్యాలయం, కె.కోటపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, అయ్యన్న విద్యాసంస్థలలో పలువురు నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల చోడవరం మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాల టీడీపీ పరిశీలకులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుతో మాడుగుల టిడిపి సీనియర్ నేత పైల ప్రసాద్ కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ మాడుగుల ఇంచార్జి పీవీజీ కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, మరియు కె.కోటపాడు మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం బుధవారం తెలుగుదేశం పార్టీ నాయ కులతో అనంతగిరి బాలికల పాఠశాల కలిసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినా చిరంజీవి రావుకు ఓటు వేయాలని నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కొట్టాడా అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మొస్య జోగులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుజ్జి బాబు, దోను, కొండిబా పంచాయతీ మాజీ ఎంపీటీసీ దయానిధి, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

విశాలాంధ్ర - ముంచింగి పుట్టు: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ సమావేశం ఎంపిపి అరిసెల సీతమ్మ అధ్యక్షతన జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తేదిని ఖరారు చేసి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని, తర్వాత జరిగే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు అందరూ తమ నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో కిరణ్ కుమార్ తెలిపారు.

లేగదూడల ప్రదర్శన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని జైతవరం గ్రామంలో పశువైద్యాధికారిణి జి.గాయత్రీ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశువర్ధకశాఖ సంచాలకులు బి.ప్రసాదరావు విచ్చేసి మాట్లాడారు. పెయ్యలకు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం వలన ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పశువులకు వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ సంచాలకులు రామ్మోహనరావు, సహాయ సంచాలకులు వి.చిట్టినాయుడు, పశువైద్యులు అనుపమ, నాగేశ్వర రావు, మణిలక్ష్మణ్, అరున్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

8న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఈనెల 8వ తేదీన నర్సీపట్నం షిరిడి సాయి సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు షిరిడి సాయి సేవా సమాజ్ అధ్యక్షుడు కర్రి రామ్ గోపాల్ వెల్లడించారు. వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఈ శిబిరం 8వ తేదీ ఉదయం 7 గంటల నుండి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా స్థానిక షిరిడి సాయి మందిరం వద్ద విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వైద్యుల పర్యవేక్షణలో ప్రతి ఏడాది ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు, కళ్ళజోళ్ళు సమకూరుస్తు న్నామన్నారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కంటి పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన వారిని అదే రోజు ఉచితంగా శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అంతేకాకుండా ఆరోగ్య భద్రత, ఏపీ ఈపీడీసీఎల్, ఈ సి హెచ్ ఎస్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఉచితంగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఉద్యోగులు తమ మెడికల్ హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవా సమాజ్ కార్యదర్శి వి రామచంద్రరాజు, కోశాధికారి లంక ఈశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో అటకెక్కిన చదువులు

విశాలాంధ్ర - దేవీపట్నం: ఒక పక్క పది పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇళ్ళకు వెళ్ళిన పిల్లలు తిరిగి రావటం లేదు. 256 మందికి ఇప్పుడు 18 మందే ఉన్నారు. ఒకప్పుడు వందల మంది పిల్లలతో కళకళలాడుతూ ఉండే ఈ పాఠశాల ప్రస్తుతం విద్యార్థినీల లేమితో వెలవెల బోతుంది. మండలంలోని మునినిగుంట ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల దుస్థితి ఇది.పాఠశాలలో వారం రోజుల్లో ఇద్దరు విద్యార్థినీల మృతి పాఠశాల పేరు ప్రఖ్యాతులును చిన్నాభిన్నం చేసింది. ఫిబ్రవరి నెలలో వారం రోజుల వ్యవధిలో కచ్చులూరు గ్రామానికి చెందిన కానెం ఈశ్వరీదేవీ పెనికిల పాడు గ్రామానికి చెందిన పూసం యమునా శ్రీ లు మృతి చెందిన విషయం తెలిసిందే.పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో పాఠశాల విద్యార్థినీలు మృత్యువాత పడ్డారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలన్నా తల్లిదండ్రులు గిరిజన సంఘాలు డిమాండ్‌తో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వార్డెన్ సస్పెండ్ హెచ్ఎంపై బదిలీ వేటు వేశారు. అయినా తల్లిదండ్రులు శాంతించలేదు. చదువు కోసం పంపితే చావుతో తమ పిల్లలను సాగనంపుతున్నారు అంటూ తమ పిల్లలను హాస్టల్‌కు ససేమిరా పంపేది లేదంటూ భీష్మించారు. ఏడాది చివర్లో పరీక్షలకు హాజరయ్యే పది ఇంటర్ చదివే సుమారు 63 మంది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతుందని పాఠశాల యాజమాన్యం కలవరపడుతుంది. పదేళ్ళుగా దూర ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు రాయాల్సి వచ్చే మండలంలోని నాలుగు పాఠశాలలకు మునినిగుంట పరీక్షా కేంద్రంగా ఈ ఏడాది మంజూరు అయింది. తల్లిదండ్రులలో పిల్లలు ఆరోగ్యం పట్ల భరోసా కల్పించేందుకు ఏటిడబ్ల్యూఓ రామతులసి ఆధ్వర్యంలో రెండు ధపాలు సమావేశం కూడా నిర్వహించారు. ఇంత జరుగుతున్న ఐటిడిఏ పిఓ వచ్చి మాకు పిల్లల ఆరోగ్య సంరక్షణ పై భరోసా ఇస్తే తప్ప పంపం అనే తల్లిదండ్రులకు ఆ భరోసా ఇవ్వక పంపటం లేదనే విమర్శలు తల్లిదండ్రులలో వినిపిస్తున్నాయి.

మండల యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: మండల నూతన యూటీఎఫ్ ఎన్నిక బుధవారం స్థానిక ఎమ్ఆర్సీ కార్యాలయంలో జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మిరియాల సత్యవతి, అధ్యక్షులుగా దాసరి పైడి మల్లు, ఉపాధ్యక్షులుగా పీవీ.సుబ్బారావు, ఉపాధ్యక్షురాలుగా టీ.వీ .ఎల్ ప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా పొట్టబోయిన రమణ కోశాధికారిగా కాణెం శ్రీను,ఎఫ్ డబుల్ ఎస్ కార్యదర్శిగా బూడి శ్రీనుబాబు, పత్రిక కార్యదర్శిగా కారం శ్రీను, మండల ఆడిటర్‌గా ఆవురు సతీష్ ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్స్‌గా ఎన్నికయ్యారు. అలాగే మండల సెక్రెటరీలుగా జి.త్రినాథ్, బి.మురళీకృష్ణ, ఎన్.రాజబాబు, ఈ.బాపూజీ, జే.రాంబాబు, ఎస్.విజయ్ కుమారి, జిల్లా కౌన్సి లర్లుగా పి.మంగరాజు, ఎస్ రాజబాబు, ఎం ఉదయ్, బి వెంకటలక్ష్మి, ఎం రమేష్ బాబు మహిళా మండల కార్యదర్శిగా సిహెచ్ సుబ్బాయమ్మ, రాధ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు వై విల్సన్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ ఎల్లప్పుడు ఉపాధ్యాయుల పక్షాన ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోర్లం రాజబాబు, ఉదయ్, జిల్లా కోశాధికారి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మిరియాల రమేష్, అధ్యక్షులు పైడి మల్లు, సీనియర్ ఉపాద్యాయులు శాంతి పాప, లక్ష్మీ బాయి, కో కన్వీనర్ రెడ్డి లక్ష్మీ, రమణ, వెంకటలక్ష్మి, సత్య వతి, గోమప్పారావు, గుమ్మడి ఝాన్సి రాణి, కోడూరి లోవ రాజు, సత్యనారాయణమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కు అడిగే నైతిక హక్కు వైసీపీకి లేదు

టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు వైసిపికి లేదని టిడిపి సీనియర్ నేత బొండ ఉమ మహేశ్వరరావు బుధవారం విశాఖ టిడిపి కార్యాల యంలో మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 13 తేదీన జరగ బోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్ట బద్రులు, స్థానిక సంస్థల వారినీ ఓటు అడిగే నైతిక హక్కు వైసీపీ కి లేదన్నారు. ఏ అభివృద్ధి చేశారని,2020 జనవరి 24 న శాసన సభ లో శాసన మండలి రద్దు అని ప్రకటించిన వైసీపీ సర్కార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా పాల్గొంటుందని ప్రశ్నించారు. జగన్ కి ఓటమి బయం పట్టుకుందని, విశాఖ లో పరిశ్రమ లు, విద్యా సంస్థలు వ్యాపార సంస్థలకి వెళ్లి బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ప్రజా ప్రతినిదులను బెదిరిస్తున్నారని, మంత్రులు బొత్స, ధర్మాన వంటి వారు ఇంటి ఇంటికి వెళ్ళి బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. ఏయూ వీ సీ ప్రసాద్ రెడ్డీ కూడ వైసీపీ అధికార ప్రతినిధి అయిపోయారని, ఇక్కడ ప్రసాద్ రెడ్డీ, రాయల సీమలో ప్రతాప్ రెడ్డి లు బెదిరింపులకు అధికారులు హడలిపోతున్నారన్నారు. ఈ సమావేశం లో పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఊరుకుటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

వీర సింహారెడ్డి సినిమా 50 రోజుల వేడుకలు

విశాలాంధ్ర - గాజువాక సిటీ: గాజువాక స్టీల్ సిటీ నందమూరి ఫ్యాన్స్ అధ్యక్షులు నమ్మి గౌరీశ్వరరావు ఆధ్వర్యంలో గాజువాక లక్ష్మీకాంత్ థియేటర్ వద్ద నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి 50 రోజుల వేడుకలు నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి వేడుక ప్రారంభించారు. గాయత్రి ఫిలిమ్స్ అధినేత సతీష్, సురేష్ ఫిలిమ్స్ అధినేత వేణు, లక్ష్మీ థియేటర్ ప్రొప్రయిటర్ రఘుబాబు, మేనేజర్లు సత్యనారాయణ, భాస్కర్, స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ నల్లూరు సూర్యనారాయణ తదితరులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా థియేటర్ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నమ్మి గౌరీశ్వరరావు, సెక్రటరీ పి కన్నబాబు, సిహెచ్ రాము, ఎస్ ఆర్ కే స్టూడియోస్ బుజ్జి, సెక్రటరీ చంటి రమణ, ఆర్గనైజర్ ప్రసాద్ శర్మ, సత్తిబాబు, సిహెచ్ సన్నీ యాదవ్, సిహెచ్ ఈశ్వరరావు, సూర్య, వి.మధు, డి రమేష్, ఎం నూకరాజు, ఎం రామకృష్ణ, డి గోపాల్, ఆనంద్, పి కనకరాజు, బాబ్జి, వి కొండలరావు, యన్ ఎ పాత్రుడు, పాన్ షాప్ సూరిబాబు పాల్గొన్నారు.

వివాద రహితుడు కామ్రేడ్ సింహాచలం నాయుడు

విశాలాంధ్ర - చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో పని చేస్తూ ఇటీవల మృతి చెందిన యూనియన్ గౌరవ అధ్యక్షుడు, దివంగత కామ్రేడ్ ప్రగడ సింహాచలం నాయుడు వివాద రహితుడు అని ఫ్యాక్టరీ ఎం.డి. వి.సన్యాసి నాయుడు అన్నారు. ఫ్యాక్టరీ ఆవరణలో బుదవారం సుగర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ సింహాచలం నాయుడు సంతాప సభలో ఎం.డి. పాల్గొని మాట్లాడుతూ విధి నిర్వహణలో భాధ్యత గా వ్యవహరించే వాడని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శరగడం రామునాయుడు మాట్లాడుతూ తమ సంఘానికి అండగా వుండే వారని, కామ్రేడ్ సింహాచలం నాయుడు కార్మికులకు, ఫ్యాక్టరీ కు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. కామ్రేడ్ నాయుడు మృతి కార్మిక లోకానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు వర్కర్స్ యూనియన్ అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఏ.ఓ. పి.రమణ మూర్తి, సి.డి.సి. కె.రామం, కార్మిక నాయుకులు రాయి సూరిబాబు, జె.వి.శ్రీనివాసరావు, హరికృష్ణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

తాజంగిలో ముగిసిన దొంతులమ్మ జాతర

విశాలాంధ్ర - చింతపల్లి: గడచిన మూడు రోజులుగా తాజంగి పంచాయతీ కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం, గ్రామ దేవత దోంతులమ్మ అమ్మవారి జాతర బుధవారంతో ముగిసింది. ఐదేళ్లకు ఒకసారి నిర్వహించుకునే ఈ జాతరకు ఎంతో విశిష్టత ఉంది. 60 అడుగుల ఎత్తు గల రెండు వృక్షాలను తెచ్చి ఎత్తైన కొండపై ఇరు వృక్షాల మధ్య చెక్కలతో వృత్తాకార ఊయల ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న వేష ధారణలో గల చిన్నారులను వేలాదిగా తరలి వచ్చిన అశేష భక్త జనం మధ్య రామడోలి పేరిట గ్రామంలో ఊరేగించి ఎత్తైన కొండ పై 60 అడుగుల ఎత్తులో ఏర్పాటుచేసిన ఊయలపై భక్తుల రామనామ జపం, భక్తి పారవశ్యంతో ఊపడం వేలాదిగా తరలి వచ్చిన భక్తులను మంత్ర ముగ్దులను చేసింది. మూడు రోజులపాటు అంగ రంగ వైభవంగా నిర్వహించిన జాతరకు విచ్చేసిన ప్రముఖులు పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్బ నర్సింగ్ రావు దంపతులు, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, చింతపల్లి, కొయ్యూరు జడ్పిటిసి సభ్యులు బాలయ్య, నూకరాజు, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురస ఉమామహేశ్వర రావు, తెదేపా మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి, జిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్, బొర్రా నాగరాజు, విజయ రాణి దంపతులు, అదేవిధంగా జాతరను వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులకు స్థానిక ఎంపీపీ అనూష దేవి సర్పంచ్ వంతల మహేశ్వరి లు సాదర స్వాగతం పలికారు.

కాంగ్రెస్ మండల జాయింట్ సెక్రటరీగా లక్ష్మణ్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నూతన జాయింట్ సెక్రెటరీగా శీలం గొంది గ్రామానికి చెందిన బద్నాయిని లక్ష్మన్ను నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగ చైర్మన్ పి శాంతకుమారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అధిష్టానం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని చెప్పారు. నూతనంగా ఎన్నికైన జాయింట్ సెక్రెటరీ బాధ్యత తీసుకొని మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జే వెంకటబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఒంటిపాకలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని రంగశీల పంచాయతీ ఒంటిపాక గ్రామంలోని మంచినీటి సమస్య పరిష్కరించాలని టీడీపీ యువత అధ్యక్షులు కామేశ్వరరావు తెలిపారు. బుదవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ గ్రామంలోని 300 మంది జనాభా ఉన్న కనిసం మంచి నీటి సదుపాయం కూడా లేక పోవటంతో గ్రామానికి కిలో మీటరు దూరంలో ఉన్న బావి కలుషిత నీటిని వినియోగించుకోవాల్సి వస్తుందన్నారు. గతంలో టిడిపి ప్రతి ఇంటిట కొళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ మరమ్మతులు గురి కావడంతో సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో కలుషిత జలాలపైనే ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి సమస్య పరిష్కరిస్తామని ప్రకటించారు తప్ప పరిష్కారం చేయలేదని, ఇప్పటికైన అధికారులు స్పందించి మంచి నీటి సమస్య పరిష్కరం చేయలని లేని పక్షణ ఆ గ్రామస్తులతో అందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

భాస్కర్ విద్యానికేతన్‌లో బ్లూ డే వేడుకలు

విశాలాంధ్ర - గాజువాక సిటీ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో బ్లూ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. 5,8 తరగతుల విద్యార్థులందరు నీలి రంగు వస్త్రాలు ధరించారు. ప్రపంచములో గల ముఖ్యమైన నీలి వర్ణ వస్తువుల యొక్క విశిష్టతను మిగిలిన విద్యార్థులకు వివరించారు. ప్రధానంగా నీలి వర్ణం లో గల సిరా, డాల్ఫిన్, బ్లూ క్రాస్,బ్లూ బెర్రీ, ఆకాశం వంటి వాటి యొక్క ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పాలవలస.భాస్కర రావు మాట్లాడుతూ... ఇటువంటి కార్యక్రమాలు ద్వారా తన చుట్టూ ఉన్న అనేక వస్తువుల యొక్క ప్రాధాన్యత విద్యార్థులు చాలా సులభంగా తెలుసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాణి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మలేరియాతో బాధపడుతున్న వలంటీర్ త్వరగా కోలుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి : మలేరియా వ్యాధి బారినపడిన పశువుల బంధ వాలంటీర్ రీమల విమల త్వరగా కోలుకుని ఆరోగ్య వంతురాలిగా వీలైనంత త్వరగా విధుల్లో చేరాలని వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు అన్నారు. గడిచిన రెండు వారాలుగా మలేరియా తో బాధపడుతున్న రీమల విమలను తన స్వగ్రామం పశువుల బంధ లో బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు వారాలుగా అనారోగ్యంతో బాధపడుతూ చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొంది స్వగ్రామం చేరుకున్న ఆమెను పరామర్శించడం జరిగిందన్నారు.. ఇప్పటికే ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని, త్వరగా కోలుకుని తోటి వాలంటీర్లతో విధులు నిర్వహించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించండి

జీవీఎంసీ కమిషనర్ రాజబాబు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆస్తి, ఖాళీ స్థలం పన్నులతో పాటు నీటి కులాయి చార్జీలను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జీవీఎంసీ కమిషనర్ బి రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 - 23 ఆర్థిక సంవత్సరమునకు మార్చి 31వ తేదీ తో ముగియచున్నందున మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంటి పన్ను బకాయిలు, ఖాళీ స్థలం పన్ను బకాయలు తోపాటు నీటి కొళాయి బకాయిలను సకాలములో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించవలసినదిగా కమిషనర్ ప్రజలకు సూచించారు. నేటి నుండి మార్చి 31,2023 వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అన్ని జానల కార్యాలయ పరిధిలో ఉన్న సౌకర్య కేంద్రాలు తెలిసే ఉంటాయని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తి పన్ను నీటి చార్జీలు చెల్లించాలని తెలిపారు.